ONE PERSON CAN MAKE DIFFERENCE
B.K. YADAV FOUNDATION

# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

శనివారం, ఆగస్టు 30, 2025

సంపుటి : 10 సంచిక :14 రంగారెడ్డి ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ పేజీలు 8 వెల 4/-


# నేటి నుంచి అసెంబ్లీ



- వర్షాలు, వరదలపై చర్చ
- బిసి రిజర్వేషన్లపైనా తీర్మానం
- ఉప సభాపతి ఎన్నిక..
- 4 వరకూ సమావేశాలు

**అసెంబ్లీ ఉభయ సభల సమావేశాలు సజావుగా జరిగేందుకు రాష్ట్ర ప్రభుత్వం, అధికారులు సహకరించాలని శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఆదేశించారు. సభ్యులు అడిగే సమాచారాన్ని సాధ్యమైనంత త్వరగా అందజేయాలన్నారు. శనివారం నుంచి ప్రారంభమయ్యే అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో సభల నిర్వహణ, వసతులు, భద్రతా ఏర్పాట్లపై సంబంధిత శాఖల అధికారులు, పోలీసు ఉన్నతాధికారులతో శుక్రవారం స్పీకర్ తన చాంబర్‌లో సమీక్ష నిర్వహించారు.**

హైదరాబాద్ : రాష్ట్ర శాసనసభ, శాసనమండలి (కౌన్సిల్) వర్షాకాల సమావేశాలు శనివారం (30న) ప్రారంభంకా నున్నాయి. కాళేశ్వ రం ప్రాజెక్టు అవినీతి, అక్రమాలపై పిసి ఘోష్ కమిషన్ స మర్పించిన నివేదిక, ఇంకా అనేకానేక అంశాలపై పాలక, ప్రతిపక్షాల మధ్య వాగ్బాణాలతో అసెంబ్లీ దద్ధరిల్లే అవకాశం ఉంది. దీనికి వ్యూహ, ప్రతివ్యూహాలతో సమాయత్తమయ్యాయి. శనివారం ఉదయం శాసనమండలి, శాసనభ సమావేశాలు ఉదయం 10.30గంటలకు ప్రారంభం కానున్నాయి. శాసనసభ ప్రారంభంకాగానే ఇటీవల మరణించిన జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్‌కు సభ సంతాపం వ్యక్తం చేస్తుంది. అదే సమయంలో ఇటీవల మరణించిన మండలి మాజీ ఎమ్మెల్సీ మాగం రంగారెడ్డికి సభ్యులు సంతాపం వ్యక్తం చే స్తారు. రెండు సభలు వాయిదా పడిన తర్వాత స్పీకర్ గడ్డం ప్ర సాద్ కుమార్ అధ్యక్షతన శాసనసభ వ్యవహారాల సలహా సంఘం (బిఎసి) సమావేశం జరుగుతుంది. కౌన్సిల్ చైర్మ న్ గుత్తా సుఖేందర్ రెడ్డి అధ్యక్షతన శాసనమండలి వ్యవహారాల సలహా సంఘం సమావేశమవుతుంది. స్పీ కర్ ప్ర సాద్ కుమార్ అధ్యక్షతన జరిగే సమావేశంలో ఈ వర్షాకాల సమావేశాల్లో చేపట్టబోయే అజెండాను

(మిగతా 2వ పేజీలో)



# రేవంత్ రెడ్డిని కలిసి, కీలక విన్నపం చేసిన ఒవైసీ సోదరులు

మిలాద్-ఉన్-నబీ వేడుకలపై సీఎంకు వినతిపత్రం అందజేత

ప్రాచీన మసీదులు, దర్గాల అలంకరణకు ఉచిత విద్యుత్ కోరిన నేతలు

సెప్టెంబర్ 14న రాష్ట్రవ్యాప్తంగా జులూస్‌కు అనుమతి ఇవ్వాలని విజ్ఞప్తి

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ, ఆ పార్టీ శాసనసభాపక్ష నేత అక్బరుద్దీన్ ఒవైసీ భేటీ అయ్యారు. మర్యాదపూర్వకంగా జరిగిన ఈ సమావేశంలో, త్వరలో జరగనున్న మిలాద్-ఉన్-నబీ పర్వదినం ఏర్పాట్లకు సంబంధించి పలు కీలక విజ్ఞప్తులతో కూడిన వినతిపత్రాన్ని వారు సీఎంకు అందజేశారు. మర్కజీ మిలాద్ జులూస్ కమిటీ సభ్యులతో కలిసి సీఎంను కలిసిన ఒవైసీ సోదరులు, పండుగ సందర్భంగా ప్రభుత్వం తరపున సహకారం అందించాలని కోరారు. ముఖ్యంగా, హైదరాబాద్‌లోని ప్రాచీన మసీదులు, దర్గాలను విద్యుద్దీపాలతో అలంకరించేందుకు అవసరమైన విద్యుత్‌ను ఉచితంగా సరఫరా చేయాలని తమ వినతిపత్రంలో వారు విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా, రాష్ట్రవ్యాప్తంగా మిలాద్-ఉన్-నబీ జులూస్ (శోభాయాత్ర) శాంతియుతంగా నిర్వహించుకునేందుకు అవసరమైన అనుమతులు మంజూరు చేయాలని వారు ముఖ్యమంత్రిని కోరారు. కమిటీ సభ్యులు చేసిన విజ్ఞప్తుల పట్ల రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించినట్టు సమాచారం.



**ప్రధాని మోడి హయాంలో ఆర్థిక విప్లవం: కిషన్ రెడ్డి**



**ఫెడరల్ స్ఫూర్తితో కేంద్రం వ్యవహరించాలి: భట్టి**

# 2 లక్షల ఎకరాల్లో పంట నష్టం

**వరద తాకిడికి బాసరలో నీటమునిగిన కాటేజీలు**

- బాసర కాటేజీల్లోకి గోదావరి వరద
- ఇంకా జలదిగ్బంధంలోనే 765డీ జాతీయ రహదారి
- హైవే 44కు మరమ్మతులు షురూ



హైదరాబాద్ : నిర్మల్ జిల్లాలోని భైంసా డివిజన్‌లో శుక్రవారం భారీ వర్షం కురిసింది. మరోవైపు మహారాష్ట్ర నుంచి భారీగా వస్తున్న వరదతో గోదావరి ఉగ్రరూపం దాల్చింది. పోటెత్తిన వరద బాసర కాటేజీల్లోకి ప్రవేశించింది. వెంటనే పోలీసులు, అధికారులకు సమాచారం ఇవ్వడంతో ఎస్పీ జానకీ షర్మిల స్వయంగా అక్కడికి చేరుకుని, పరిస్థితి సమీక్షించారు. విపత్తు నియంత్రణ సహాయక బృందాలతో కాటేజీల నిర్వాహకులు, సిబ్బందిని క్షేమంగా సురక్షిత ప్రాంతాలకు తరలించారు. కాగా బాసర ఆలయ అర్చకులు గోదావరి శాంతించాలంటూ స్నానఘాట్ల వద్ద ప్రత్యేక పూజలు చేశారు. ఇలావుండగా..భైంసా పట్టణంలోని గడ్డెన్నవాగు ప్రాజెక్టు ఐదుగేట్లు ఎత్తారు. సుద్ధవాగు వరద ఉధృతంగా ప్రవహిస్తోంది. మెదక్ జిల్లా రామాయంపేట పట్టణంలో ఇళ్లలోకి వచ్చిన నీటిని తోడేందుకు ప్రజలు పడరాని పాట్లు పడుతున్నారు. మెదక్ పట్టణంలో షాపుల్లో చేరిన నీటిని మోటార్లతో తోడుతున్నారు. హైదరాబాద్ నుంచి మెదక్ -ఎల్లారెడ్డి-బాన్సువాడ మీదుగా నిజామాబాద్ జిల్లా కోటగిరి వరకు వెళ్లే 765డీ జాతీయ రహదారి ఇంకా జల దిగ్బంధంలోనే ఉంది. హైదరాబాద్-నాగ్‌పూర్ హైవే (44) కోతకు గురైన చోట్ల మరమ్మతు పనులు ప్రారంభమయ్యాయి. హవేళీఘనపురం మండలం గంగమ్మవా గులో గల్లంతైన యాదగౌడ్ అనే మరో వ్యక్తి మృతదేహం శుక్రవారం లభించింది. మరోవైపు రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం నర్మాలకు చెందిన పంపుకాడి నాగయ్య గల్లంతై మూడు రోజులైనా జాడ దొరకలేదు.

**రైలు పట్టాల ధ్వంసానికి కబ్జాలే కారణం**

భారీ వర్షాలతో రామేశ్వర్‌పల్లి-తలమడ్ల రైల్వేస్టేషన్‌ల మధ్య 528 మైలురాయి వద్ద 50 మీటర్ల పొడవున ట్రాక్ కింద

(మిగతా 2వ పేజీలో)



# కలిసి నడుద్దాం..బలపడదాం!

- భారత్-జపాన్ సంబంధాల్లో సువర్ణ అధ్యాయానికి శ్రీకారం
- కీలక రంగాల్లో పరస్పర సహకారం కోసం పదేళ్ల రోడ్‌మ్యాప్ సిద్ధం
- 'జపాన్ టెక్నాలజీ, ఇండియన్ టాలెంట్ విన్నింగ్ కాంబినేషన్'
- చంద్రయాన్-5 మిషన్‌లో జపాన్ భాగస్వామ్యం: ప్రధాని మోదీ
- జపాన్ ప్రధాని షిగెరుతో ప్రధాని మోదీ భేటీ

టోక్యో: భారత్-జపాన్ మధ్య ప్రత్యేక వ్యూహాత్మక భాగస్వామ్యంలో నూతన, సువర్ణ అధ్యాయానికి శ్రీకారం చుట్టినట్లు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చెప్పారు. సాంకేతిక పరిజ్ఞానం, రక్షణ సహా వివిధ కీలక రంగాల్లో పరస్పర సహకారం కోసం పదేళ్ల రోడ్‌మ్యాప్ సిద్ధం చేసినట్లు వెల్లడించారు. జపాన్‌తో ద్వైపాక్షిక సంబంధాలు మరింత బలోపేతం చేసుకోవడమే లక్ష్యంగా రెండు రోజుల పర్యటన నిమిత్తం ప్రధాని మోదీ శుక్రవారం ఉదయం జపాన్‌కు చేరుకున్నారు. రాజధాని టోక్యోలో ఆయనకు ఘన స్వాగతం లభించింది. అదృష్టానికి, శుభానికి సంకేతంగా భావించే జపాన్ సంప్రదాయ దారూమా బొమ్మను బౌద్ధ మత గురువులు బహూకరించారు. అనంతరం జపాన్ ప్రధానమంత్రి షిగెరు ఇషిబాతో మోదీ సమావేశమయ్యారు. భారత్-జపాన్

# కాళేశ్వరం నివేదికపై మళ్లీ హైకోర్టుకు!


- **మధ్యంతర అప్లికేషన్ దాఖలు చేసే యోచనలో బీఆర్ఎస్**
- **అసెంబ్లీలో కాళేశ్వరంపై చర్చకు కేసీఆర్ హాజరుపై సందిగ్ధం**
- **ఎర్రవల్లి నివాసంలో కేసీఆర్‌తో మాజీ మంత్రి హరీశ్‌రావు భేటీ**
- **సుప్రీంకోర్టులో రాష్ట్ర ప్రభుత్వం కేవియట్ పిటిషన్ వేసినట్లు సమాచారం**



హైదరాబాద్: కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతిపై పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికను రద్దు చేయాలని కోరుతూ హైకోర్టును ఆశ్రయించిన బీఆర్ఎస్ పార్టీ.. మరోమారు ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించాలని భావిస్తోంది. కమిషన్ నివేదిక ఆధారంగా చర్యలు తీసుకోకుండా స్టే ఇవ్వాలని హైకోర్టును ఆశ్రయించిన ఆ పార్టీ.. మరోమారు మధ్యంతర అప్లికేషన్ (ఐఏ)ను దాఖలు చేయాలని నిర్ణయించినట్లు తెలిసింది. సోమవారం హైకోర్టుకు వెళ్లేందుకు బీఆర్ఎస్

(మిగతా 2వ పేజీలో)

# ప్రియుడితో కలిసి భర్తను హతమార్చిన భార్య



హైదరాబద్: ఈ మధ్యకాలంలో ప్రియుడితో కలిసి భర్తలను హతమా రుస్తున్న భార్యల గురించి తరచూ వింటూనే ఉన్నాం. కొందరు పెళ్లికి ముం దు ప్రేమ వ్యవహారం కారణంగా భర్తలను హత్య చేస్తుంటే.. మరికొందరు పెళ్లి తర్వాత వివాహేత సంబంధం పెట్టుకొని భర్తలను కడతేరుస్తున్నారు. తాజాగా నగరంలోని సరూర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఇలాంటి దారుణమే చోటు చేసుకుంది. కోదండరామ్‌నగర్‌లో ప్రియుడు హరీశ్‌తో కలిసి భార్య.. భర్తను చంపేసింది. నాగర్‌కర్నూల్‌కు చెందిన శేఖర్, చిట్టిలకు 16 సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. బతుకుదెరువు కోసం వీరిద్దరు హైదరాబాద్.. సరూర్‌నగర్‌కు వచ్చి జీవిస్తున్నారు. శేఖర్ ప్రైవేటు డ్రైవర్ కాగా.. చిట్టి ఇళ్లలో పని చేసేది. తాజాగా భర్త శేఖర్ వివాహేతర సంబంధం

(మిగతా 2వ పేజీలో)

# మ్యూచువల్ ఫండ్స్‌లో (ఎస్ ఐ పి) (ఎస్ డబ్ల్యు పి) పెద్ద మొత్తంలో -మీ భవిష్యత్తు భద్రతకు నేటి నిర్ణయం

సాయి గణేష్ సాగర్
మ్యూచువల్ ఫండ్ డిస్ట్రిబ్యూటర్






నేటి పరిస్థితుల్లో పొదుపు మాత్రమే కాదు, ఆ పొదుపు విలువను కాపాడుకోవడం, పెంచుకోవడం కూడా అంతే ముఖ్యం. డబ్బు విలువను పెంచుకోవడానికి, మ్యూచువల్ ఫండ్స్ ఒక సులభమైన, భద్రమైన, మరియు ఫలప్రదమైన మార్గం. మ్యూచువల్ ఫండ్స్ అనేవి పెట్టుబడిదారుల డబ్బును ఒకే పూల్‌గా తీసుకుని, ప్రొఫెషనల్ ఫండ్ మేనేజర్లు స్టాక్స్, బాండ్స్, మరియు ఇతర ఆస్తుల్లో పెట్టుబడి పెడతారు. పెట్టుబడులు పెట్టే మూడు ప్రధాన పద్ధతులు – ఎస్ ఐ పి, ఎస్ డబ్ల్యు పి మరియు పెద్ద మొత్తంలో

### ఎస్ ఐ పి - చిన్న మొత్తంలో పొదుపు

ప్రతి నెలా లేదా త్రైమాసికం ఒక స్థిరమైన మొత్తాన్ని ఇన్వెస్ట్ చేయడం.

మార్కెట్ ఎగిసినా, పడినా యూనిట్లు సగటు ధరతో కొనబడతాయి (రూపీ కాస్ట్ అవరేజింగ్). ఉదాహరణ: 5,000 ఐ.ఎస్.పి ను 15 సంవత్సరాలు 12% సగటు రాబడితో పెట్టుకుంటే సుమారు ?25 లక్షలు అవుతుంది. ఎవరికి సరిపోతుంది: జీతం లేదా రెగ్యులర్ ఆదాయం ఉన్నవారు, పొదుపు అలవాటు పెంచుకోవాలనుకునే వారు.

### ఎస్ డబ్ల్యు పి - సిస్టమేటిక్ విత్ డ్రాయల్ ప్లాన్

పెట్టుబడిలోంచి ప్రతి నెలా లేదా త్రైమాసికం ఒక స్థిరమైన మొత్తాన్ని విత్‌డ్రా చేసుకోవడం. రిటైర్మెంట్ తర్వాత రెగ్యులర్ ఆదాయం కోసం మంచిది. ఉదాహరణ: ?10 లక్షలు పెట్టి నెలకు ?10,000 తీసుకుంటే, మార్కెట్ పెరుగుదలతో పెట్టుబడి సంవత్సరాల తరబడి కొనసాగుతుంది. ఎవరికి సరిపోతుంది: పెన్షన్ అవసరమయ్యే రిటైర్డ్ వ్యక్తులు, రెగ్యులర్ ఇన్కమ్ కావాలనుకునే వారు.

### పెద్ద మొత్తంలో ఇన్వెస్ట్మెంట్

ఒకేసారి పెద్ద మొత్తాన్ని పెట్టుబడిగా పెట్టడం. ఎక్కువ కాలం ఉంచితే కంపౌండింగ్ ద్వారా అధిక రాబడి. ఉదాహరణ: 5 లక్షలు పెద్ద మొత్తంగా 20 సంవత్సరాలు 12% రాబడితో పెట్టుకుంటే సుమారు 48 లక్షలు అవుతుంది.

# డ్రైనేజ్ సమస్య పరిష్కరించాలని కమిషనర్‌కు వినతి

**డ్రైనేజ్ సమస్య పరిష్కారం పై డి ఈ ఫోకస్**

**మీర్ పేట 16వ డివిజన్ మాజీ కార్పొరేటర్ ఏనుగుల అనిల్ యాదవ్**





బాలాపూర్, వార్త మిర్రర్ : మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 16వ వార్డు డివిజన్ సాయి సామ్రాట్ నగర్ కాలనీ లోని సాంక్షన్ అయి టెండర్లు అయిన భూగర్భ డ్రైనేజీ అవుట్ లెట్ పనికి టెండర్లు ఓపెన్ చేయక అవుట్ లెట్ పని మొదలు పెట్టక చాలా ఇబ్బంది పడుతున్నారని మాజీ కార్పొరేటర్ ఏనుగుల అనిల్ కుమార్ యాదవ్ అన్నారు. మున్సిపల్ కమిషనర్ నాగమణి, అసిస్టెంట్ కమిషనర్ నాగేందర్ రెడ్డి , డి ఈ వేణుగోపాల్ లను మున్సిపల్ కార్యాలయంలో కలిసి వినతి పత్రాన్ని అందజేసినట్లుగా తెలిపారు. డి ఈ వెంటనే సమస్య పరిశీలించడమే కాకుండా త్వరలో పరిష్కారం చూపుతామన్నారని ఏనుగుల అనిల్ యాదవ్ తెలిపారు. ఈ ఈకార్యక్రమంలో మున్సిపల్ వర్క్ ఇన్స్పెక్టర్ అశోక్, కాలని వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు దార్ల మధు , ప్రధాన కార్యదర్శి జంగారెడ్డి, కోశాధికారి భాస్కర్ రెడ్డి, మాజీ అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి మరియు కల్యాణ్, పూర్యా నాయక్, ప్రవీణ్ రెడ్డి , పర్వతాల్ రెడ్డి, మురళిధర్ రెడ్డి, సాయి చారి, రాములు నాయక్, సాయి సామ్రాట్ నగర్ కాలనీ కాలని వాసులు పాల్గొన్నారు.

# నేటి నుంచి అసెంబ్లీ



ఖరారు చేస్తా రు.ముఖ్యంగా కాళేశ్వరంప్రాజెక్టుపై నియమించిన జస్టిస్ ఘోష్ సమర్పించిన నివేదికపై ఇప్పటికే కాంగ్రెస్, బిఆర్ఎస్ నేతల మధ్య హెూరా హెూరీగా మాటల యుద్ధం జరుగుతూనే ఉంది. ఘోష్ కమిషన్ సమర్పించిన నివేదికను అసెంబ్లీలో ప్రవేశపెట్టాలని ప్రభుత్వం భావిస్తుండగా, ముందుగానే తమకు ఇవ్వాలంటూ ప్రధాన ప్రతిపక్షమైన బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు పట్టుబట్టిన సంగతి తెలిసిందే. కమిషన్ నివేదికను అసెంబ్లీలో ప్రతిపాదించి చర్చించిన తర్వాత సభ్యుల అభిప్రాయం మేరకు ప్రభుత్వం తీసుకోబోయే చర్యల గురించి ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి లేదా నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి ప్రకటించే అవకాశం ఉంది. దీనిపై సభలో పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చేందుకు తమకు అవకాశం ఇవ్వాలని బిఆర్ఎస్ ప్రయత్నించింది. ఈ మేరకు శుక్రవారం అసెంబ్లీ కార్యదర్శి నరసింహాచార్యులను కోరగా, తాను చేయగలిగింది ఏమీ లేదని, స్పీకర్‌కు లేఖ ఇవ్వాలని ఆయన సూచించినట్లు సమాచారం. ఈ అంశంపై సభలో వాడి వేడి చర్చ జరిగే అవకాశం ఉంది. పవర్ పాయింట్ ప్రజంటేషన్‌కు బిఆర్ఎస్ పట్టుబట్టే అవకాశం ఉంది. ఈ వ్యవహారంపై ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తున్నదని, ఘోష్ కమిషన్ నివేదిక తప్పుల తడకగా ఉందని, ఈ నివేదికలో నుంచి తమకు మినహాయింపు ఇవ్వాలని బిఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు, మాజీ మంత్రి టి. హరీష్ రావు ఇదివరకే కోర్టుకు వెళ్ళగా, కోర్టు స్టే ఇచ్చేందుకు ససేమిరా అన్న సంగతి తెలిసిందే. భారీ వర్షాలు, వరదల కారణంగా ఆదిలాబాద్, కామారెడ్డి తదితర జిల్లాలు అతలకుతలం కావడం, ప్రజలు నిరాశ్రయులు కావడం, పంట పొలాలు దెబ్బతినడంపై సుదీర్ఘంగా చర్చించి, ఈ కష్టకాలంలో రాష్ట్రానికి ఇతోధికంగా సహాయం అందించాలని కేంద్రాన్ని కోరుతూ సభ తీర్మానం చేసే అవకాశం ఉంది. బిసి రిజర్వేషన్లపై గత అసెంబ్లీ సమావేశాల్లో తీర్మానం ఆమోదించి కేంద్రానికి పంపించిన సంగతి తెలిసిందే. అయితే కేంద్ర ప్రభుత్వం నుంచి ఎటువంటి ప్రతిస్పందన లేనందున ఏ విధంగా ముందుకు వెళదాం అనే అంశంపైనా సభ్యుల నుంచి అభిప్రాయాలను తీసుకోవాలని భావిస్తున్నట్లు ప్రభుత్వ వర్గాల ద్వారా తెలిసింది. బిసి రిజర్వేషన్లపై బిల్లుల్లపై సాధ్యమైనంత త్వరగా నిర్ణయం తీసుకోవాలని కోరుతూ సభలో ఏకగ్రీవంగా తీర్మానం ఆమోదించి కేంద్రానికి పంపించాలన్న ఆలోచనతో ప్రభుత్వం ఉంది. కర్నాటక తరహాలో ప్రభుత్వమే జివో విడుదల చేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు కల్పించే అంశంపైనా సాధ్యసాధ్యాలపైనా సభలో చర్చించే అవకాశం ఉన్నట్లు తెలిసింది. సెప్టెంబర్ నెలాఖరులోగా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర హైకోర్టు ప్రభుత్వాన్ని ఆదేశించడం, మరోవైపు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఏదైనా బిల్లు ఆమోదించి రాష్ట్రపతి, గవర్నర్‌కు పంపిస్తే వాటిపై 90 రోజుల్లోగా నిర్ణయం తీసుకోవాలని, లేనిపక్షంలో ప్రభుత్వాలే వాటికి ఆమోదం లభించినట్లు అమలు చేసుకోవచ్చని సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పుపైనా ఈ సందర్భంగా చర్చకు రానున్నాయి. చట్టపరంగా రిజర్వేషన్లు ఇవ్వడం సాధ్యం కానిపక్షంలో పార్టీలే స్వతహాగా బిసి రిజర్వేషన్లు కల్పించుకోవాలన్న అంశంపై చర్చించి నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది.

ఇదిలాఉండగా ఈ సమావేశాల్లోనే ఉప సభాపతి ఎన్నిక జరిగే అవకాశం ఉంది. డోర్నకల్ నియోజకవర్గం ఎమ్మెల్యే రాంచందర్ నాయక్‌ను ఉప సభాపతిగా ఎన్నుకోవాలని ప్రభుత్వం ఇదివరకే నిర్ణయించిన సంగతి తెలిసిందే. దీనికి శనివారం స్పీకర్ ఆదేశం మేరకు అసెంబ్లీ కార్యదర్శి నోటిఫికేషన్ వెలువరించే అవకాశం ఉంది. ఎమ్మెల్యే నాయక్ ఒక్కరే నామినేషన్ వేస్తే ఏకగ్రీవమవుతారు. ప్రతిపక్షం నుంచి ఎవరైనా నామినేషన్ దాఖలు చేసినట్లయితే ఎన్నిక అనివార్యమవుతుంది.

శనివారం జరిగే బిఏసి సమావేశంలో అజెండాతో పాటు ఎన్ని రోజులు నిర్వహించాలన్న అంశంపై నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. వచ్చే నెల 5న మిలాద్ ఉన్ నబీ పండుగ, 6న వినాయక నిమజ్జనం ఉండడం వల్ల 4వ తేదీన సమావేశాలను ముగించే అవకాశం ఉందని తెలుస్తోంది. నిమజ్జనం సందర్భంగా పోలీసులు భారీ ఎత్తున బందోబస్తులో ఉండాల్సి వస్తుంది కాబట్టి సమావేశాలను ఈ లోగా ముగించాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు సమాచారం.

### కోదండరామ్, ఖాన్‌ల సంగతేమిటీ?

ఇదిలాఉండగా శాసనమండలికి ప్రొఫెసర్ కోదండరామ్, అమీర్ అలీ ఖాన్ హాజరవుతారా? లేదా? అనే ఉత్కంఠ నెలకొంది. వారిరువురి ఎన్నికపై బిఆర్ఎస్ లేవదీసిన అంశాలతో కోర్టు ఏకీభవిస్తూ వారిని తిరిగి ఎన్నుకోవాలని సుప్రీం కోర్టు తాజాగా తీర్పునిచ్చిన సంగతి తెలిసిందే. అయితే వారిరువరి సభ్యత్వాలను శాసనమండలి చైర్మన్ సుఖేందర్ రెడ్డి ఇంత వరకూ రద్దు చేయలేదు. దీంతో వారు సభ్యులుగానే ఉన్నారు కాబట్టి సభకు హాజరవుతారా? హాజరైతే సుప్రీం తీర్పు మాటేమిటీ? అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. ఈ నేపథ్యంలో శనివారం సభకు వారు వచ్చినప్పుడు చైర్మన్ ఎటువంటి నిర్ణయాన్ని ప్రకటిస్తారో వేచి చూడాలి.

# కాళేశ్వరం నివేదికపై మళ్లీ హైకోర్టుకు!

సన్నాహాలు చేస్తోంది. శనివారం నుంచి అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమవుతున్న నేపథ్యంలో శుక్రవారం ఎర్రవల్లి నివాసంలో పార్టీ అధినేత కేసీఆర్ కీలక నేతలతో సమావేశమయ్యారు. ఈ భేటీలో అసెంబ్లీ సమావేశాల్లో పార్టీ అనుసరించాల్సిన వ్యూహంతోపాటు పీసీ ఘోష్ కమిషన్‌పై కోర్టుకు వెళ్లే అంశంపై కేసీఆర్ పలు సూచనలు చేసినట్లు తెలిసింది. హైకోర్టులో మధ్యంతర అప్లికేషన్ విచారణకు రాకమునుపే అసెంబ్లీలో ఘోష్ కమిషన్ నివేదికను పెట్టేందుకు రేవంత్ ప్రభుత్వం ఆదివారం కూడా అసెంబ్లీని నిర్వహించే ఆలోచనలో ఉన్నట్లు ఈ భేటీలో అభిప్రాయం వ్యక్తమైంది. ఒకవేళ అసెంబ్లీలో నివేదికను ప్రవేశ పెడితే వినిపించాల్సిన వాదనపై ఇప్పటికే హరీశ్‌రావు పూర్తిస్థాయిలో కసరత్తు చేసినట్లు సమాచారం. అయితే, అసెంబ్లీలో చర్చకు కేసీఆర్ హాజరు కాకపోవటమే మంచిదని పార్టీ నేతలు చెప్పినట్లు తెలిసింది. అసెంబ్లీలో చోటు చేసుకునే పరిణామాల ఆధారంగా కేసీఆర్ హాజరయ్యేదీ లేనిదీ తెలుస్తుందని బీఆర్ఎస్ వర్గాలు వెల్లడించాయి.

### సుప్రీంకోర్టులో కేవియట్ పిటిషన్!

పీసీ ఘోష్ కమిషన్‌ను కొట్టేయడం లేదా స్టే కోసం బీఆర్ఎస్ సుప్రీంకోర్టును కూడా ఆశ్రయించే అవకాశం ఉందన్న సమాచారంతో రాష్ట్ర ప్రభుత్వం ముందుగానే కేవియట్ దాఖలు చేసినట్లు తెలిసింది. రాష్ట్ర ప్రభుత్వ వాదనలు వినకుండా ఎలాంటి ఉత్తర్వులు జారీ చేయవద్దని ఆ కేవియట్‌లో కోరినట్లు సమాచారం. బీఆర్ఎస్ పిటిషన్ దాఖలు చేస్తే... ప్రభుత్వం తరపున పూర్తిస్థాయిలో వాదనలు వినిపిస్తామని పేర్కొన్నట్లు తెలిసింది.

### వారి సభ్యత్వంపై సందిగ్ధం

గవర్నర్ కోటాలో గతేడాది ఆగస్టు 16న ఎమ్మెల్సీలుగా ప్రమాణం చేసిన ప్రొ. కోదండరాం, ఆమేర్ అలీఖాన్‌లు శనివారం నుంచి మండలి సమావేశాలకు హాజరు అవుతారా లేదా అన్నది ఆసక్తికరంగా మారింది. వీరిద్దరి సభ్యత్వాలను రద్దుచేస్తూ సుప్రీంకోర్టు ఈ నెల 13న మధ్యంతర ఉత్తర్వులిచ్చిన విషయం తెలిసిందే. సుప్రీం ఉత్తర్వులను పరిశీలించే బాధ్యతను ప్రభుత్వం న్యాయశాఖకు, అడ్వొకేట్ జనరల్‌కు అప్పగించింది. ఇప్పటివరకు ఈ 2 స్థానాలు ఖాళీ అయినట్లు మండలి చైర్మన్ ప్రకటించలేదు. ఈ నేపథ్యంలో సుప్రీంకోర్టు మధ్యంతర ఉత్తర్వులను అమలు చేస్తారా లేదా అన్నది చర్చనీయాంశంగా మారింది.

# ఫెడరల్ స్ఫూర్తితో కేంద్రం వ్యవహరించాలి: భట్టి

హైదరాబాద్: రేట్ రేషనలైజేషన్ పేరుతో రాష్ట్రాలకు రెవెన్యూ తగ్గే ప్రమాదం ఉందని డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క తెలిపారు. ఫెడరల్ స్ఫూర్తితో కేంద్రం వ్యవహరించాలని అన్నారు. ఢిల్లీలో జరిగిన సమావేశంలో జిఎస్టి రేషనలైజేషన్ అంశంపై సుదీర్ఘ చర్చ జరిగిందన్నారు. ఈ సందర్భంగా భట్టి మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రాల ఆర్థిక పరిస్థితులు బాగేంటేనే.. దేశం బాగుంటుందని తెలియజేశారు. రేషనలైజేషన్ ను ఆహ్వానిస్తూనే రాష్ట్రాలకు జరిగే నష్టానికి..పరిహారం చెల్లించే మార్గాలను కేంద్రం ఆలోచించాలని కోరారు. సెప్టెంబర్ 3న మరోసారి ఢిల్లీలో 8 రాష్ట్రాల ఆర్థిక మంత్రులు, జిఎస్టి కౌన్సిల్ సమావేశంలో తమ డిమాండ్లు లేవనెత్తాలని కేంద్రం నిర్ణయం తీసుకోవాలని భట్టి విక్రమార్క సూచించారు.

# ప్రియుడితో కలిసి భర్తను హతమార్చిన భార్య

గురించి చిట్టిని నిలదీయడంతో అతన్ని హత్య చేయాలని కుట్ర పన్నింది. అర్థరాత్రి ప్రియుడు హరీశ్‌ని ఇంటికి పిలిపించి నిద్రలో ఉన్న భర్తను హత్య చేసింది. ఆ తర్వాత 100కు ఫోన్ చేసి నిద్రలోనే భర్త చనిపోయాడని భార్య చెప్పింది. అయితే పోలీసులకు భార్యపై అనుమానం రావడంతో తమదైన శైలిలో ప్రశ్నించారు. దీంతో విచారణలో భార్య చిట్టి నేరం అంగీకరించింది. దీంతో ఆమెను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పరారీలో ఉన్న చిట్టి ప్రియుడు హరీశ్ గురించి పోలీసులు గాలిస్తున్నారు.

# ప్రధాని మోడి హయాంలో ఆర్థిక విప్లవం: కిషన్ రెడ్డి

ప్రధాని నరేంద్ర మోడి హయాంలో దేశంలో ఆర్థిక విప్లవం వచ్చిందని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి తెలిపారు. 11 సంవత్సరాల్లో 278 రేట్లు పెరిగిన బేసిక్ సేవింగ్స్ బ్యాంక్ డిపాజిట్లు, బ్యాంకు అకౌంట్లు అని ఆయన శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దేశ వ్యాప్తంగా 56 కోట్ల జన్‌ధన్ ఖాతాల్లో రూ. 2.68 లక్షల కోట్ల నగదు జమ అయినట్లు ఆయన తెలిపారు. తెలంగాణలో 1.3 కోట్ల జనధన్ అకౌంట్లలో రూ.5.-055.35 కోట్లు జమ చేసినట్లు ఆయన వివరించారు. సామాన్యులకు బ్యాంకు సేవలు అందుబాటులోకి వచ్చాయని ఆయన తెలిపారు. సమ్మిళిత ఆర్థికాభివృద్ధిని పెంపొదించడంతో పాటు కోట్లాది మందికి, ముఖ్యంగా మహిళలకు, యువతకు, అణగారిన వర్గాలకు గౌరవాన్ని అందించే లక్షంతో ప్రధాని మోడి తీసుకుని వచ్చిన జన్‌ధన్ పథకం 11 సంవత్సరాలు పూర్తి చేసుకున్నదని ఆయన వివరించారు. దేశంలోని అనేక మంది బడుగు, బలహీన, పేద ప్రజలకు బ్యాంకు ఖాతాలు కూడా ఉండేవి కాదని ఆయన తెలిపారు. దీంతో ప్రధాని నరేంద్ర మోడి 2014 సంవత్సరం ఆగస్టు 28న జన్‌ధన్ పథకాన్ని తీసుకుని వచ్చారని ఆయన వివరించారు. 2014 సంవత్సరానికి ముందు దేశవ్యాప్తంగా మొత్తం 3.35 బేసిక్ సేవింగ్స్ అకౌంట్లు మాత్రమే ఉండగా, వాటిలో ఖాతాదారులు జమ చేసుకున్న మొత్తం రూ. 960 కోట్లు మాత్రమేనని ఆయన తెలిపారు. నరేంద్ర మోడి ప్రధాని అయిన తర్వాత ప్రజలందరినీ బ్యాంకింగ్ వ్యవస్థలోకి, సమ్మిళిత ఆర్థిక వ్యవస్థలోకి తీసుకొచ్చేందుకు సంస్కరణలు తీసుకుని వచ్చినట్లు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వివరించారు.



# 2 లక్షల ఎకరాల్లో పంట నష్టం

మట్టి కొట్టుకపోయి పట్టాలు గాల్లో తేలడానికి చెరువు అలుగు కాలువ ఆక్రమణలే కారణమని తెలుస్తోంది.

### గణపతి విగ్రహం కోసం వచ్చి చిక్కుకుపోయిన చిన్నారులు

కామారెడ్డి జిల్లా లింగంపల్లికలాన్ గ్రామానికి చెందిన సుమారు పది మంది చిన్నారులు బుధవారం గణపతి విగ్రహాన్ని కొనుగోలు చేసేందుకు మెదక్‌కు వచ్చారు. అయితే రెండు జిల్లాల మధ్య ప్రవహిస్తోన్న మంజీరా నది పోచారం డ్యామ్‌పై నుంచి ఉప్పొంగి ప్రవహించడంతో ఈ మార్గంలో రాకపోకలు నిలిచిపోయాయి. దీంతో వారంతా 2 రోజులుగా మెదక్‌లోనే ఉండిపోయారు. దీంతో శుక్రవారం ఉదయం ఎస్‌డీఆర్ఎఫ్, ఆర్మీ బృందాలు రెస్క్యూ ఆపరేషన్‌తో వారిని ఎల్లారెడ్డి వైపు తరలించేందుకు యత్నించారు. అయితే వరద ఉధృతి ఎక్కువగా ఉండటంతో ప్రయత్నాన్ని విరమించుకున్నారు. చిన్నారులను మెదక్‌లోని పునరావాస శిబిరాలకు తరలించారు.



## ఘనంగా వినాయక చవితి ఉత్సవాలు....

కొండాపూర్ వార్త మిర్రర్ : కొండాపూర్ డివిజన్ పరిధిలోని శ్రీరాంనగర్ కాలనీ బి బ్లాక్ ఎమ్. వీ.ఆర్. రెసిడెన్సిలో సన్నీ యాదవ్ నిర్వహించిన గణేష్ మండపంలో గణనాథుడికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ప్రతి ఒక్కరూ దైవచింతను అలవర్చుకోవాలి ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బలరాం యాదవ్, సన్నీ యాదవ్, నాగరాజు యాదవ్, రమేష్ యాదవ్, రాజు యాదవ్, అప్పారావు, సిహెచ్ సందీప్, అశోక్, పగిడి శివ, జైపాల్ రెడ్డి అభిపాష్, వంశీ తదితరులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ కార్యకర్త కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

సంస్థాన్ నారాయణపూర్ ఆగస్టు 29 :( వార్త మిర్రర్) నారాయణపురం మండలంలోని గుజ్జ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త గంగాదేవి చెన్నయ్య ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న గుజ్జ బిఆర్ఎస్ పార్టీ నాయకులు రూ.10 వేల రూపాయలను మృతుడి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు గంగాదేవి సత్తయ్య, ప్రధాన కార్యదర్శి ఏర్పుల సైదులు, బొల్లం ఎల్లయ్య , గంగాదేవి కృష్ణయ్య, గంగాదేవి నరసింహ, శ్రీను, ఎర్ర స్వామి, ఏర్పుల గాలయ్య, గంగాదేవి యాదయ్య, సత్తయ్య, సైదులు పాల్గొన్నారు.



## విబివికే సరస్వతీ విద్యాపీఠం యొక్క బాలుర వసతి గృహాన్ని ప్రారంభించిన కేంద్ర మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి

### -విలువలతో కూడిన విద్యను అందిస్తూన్న సరస్వతీ శిశు మందిరాలు

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి .... ఆగస్టు 29 .. మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ నాదర్గుల్ లోని విద్యా భారతి విజ్ఞాన కేంద్రం సరస్వతి విద్యాపీఠం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించినటువంటి బాలుర వసతి గృహం ప్రారంభోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కేంద్ర మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి హాజరై వసతి గృహాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల కోసమే ప్రత్యేక శిబిరాలు నిర్వహిస్తూ ప్రత్యేక పాఠ్యాంశాలను రూపొందించి విలువలతో కూడిన విద్యను అందిస్తూ జాతి వికాసంలో సరస్వతీ శిశు మందిరాలు తమదైన ముద్రను వేస్తున్నాయని...మిగతా అన్ని పాఠశాలలకు భిన్నమైన ప్రణాళికతో విద్యాబోధన సాగిస్తున్నాయని కొనియాడారు. విద్యార్థులు భవిష్యత్తులో ఏ స్థాయిలో, ఏ సంస్థలో పనిచేస్తున్న జాతి ఐక్యత, జాగృతి ప్రధాన లక్ష్యాలుగా తమ నడవడికను కొనసాగిస్తారని తెలిపారు. ఈ వసతి గృహం గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చిన విద్యార్థులకు నాణ్యమైన వసతి సదుపాయాలను అందిస్తుందని ఇటువంటి సదుపాయాల ద్వారా విద్యార్థులు మరింత శ్రద్ధతో విద్యాభ్యాసం చేయగలుగుతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్, మహేశ్వరం నియోజకవర్గం బిజెపి ఇన్చార్జ్ అందెల శ్రీరాములు రాష్ట్ర అధికార ప్రతినిధి గంగాపురం వెంకట్ రెడ్డి , మాజీ జిల్లా అధ్యక్షులు బొక్క నరసింహారెడ్డి , అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి , విద్యాపీఠం యొక్క తెలంగాణ మరియు కర్ణాటక రాష్ట్రాల ఆర్గనైజింగ్ సెక్రటరీ లింగం సుధాకర్ రెడ్డి విద్యాపీఠం నాదర్గుల్ అధ్యక్షులు రమేష్ గుప్తా , క్షేత్ర సేవ ప్రముఖ విద్వాన్ రెడ్డి చీఫ్ అడ్వైజర్ సుందర్ రెడ్డి ఉపాధ్యక్షులు సుధాకర్ రెడ్డి కార్యదర్శి విష్ణువర్ధన్ రాజు కొండ కళ్యాణ్, జాయింట్ సెక్రెటరీ కృష్ణారెడ్డి, బిజెపి రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు, మాజీ కార్పొరేటర్లు, మరియు సంగ్ పరివార్ నేతలు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా జాతీయ క్రీడ దినోత్సవ వేడుకలు

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఆగస్టు 29చౌటుప్పల్ మున్సిపాలిటీ కేంద్రం లోని త్రినిటీ పాఠశాలలో భారత హాకీ దిగ్గజం మేజర్ ధ్యాన్ చంద్ యొక్క జన్మదినంను పురస్కరించుకొని జాతీయ క్రీడ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.పాఠశాల చైర్మన్ కె.వి.బి కృష్ణారావు ప్రిన్సిపాల్ అండ్ డైరెక్టర్ ఉజ్జిని మంజుల ధ్యాన్ చంద్ చిత్రపటానికి పూలమాల వేసి జాతీయ స్థాయి,రాష్ట్ర స్థాయి మల్లఖంబ్, కబడ్డీ,తైక్వాండో, ఖోఖో, కరాటే,వాలీబాల్,క్రికెట్ క్రీడల్లో పాల్గొన్న త్రినిటి పాఠశాల విద్యార్థులను అభినందించారు.విద్యార్థులను తీర్చిదిద్దిన వ్యాయామ ఉపాధ్యాయులను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు. పాఠశాల చైర్మన్ కె. వి. బి కృష్ణారావు మాట్లాడుతూ ధ్యాన్ చంద్ దేశానికి ఎంతో సేవ చేశారని ఒలంపిక్స్ లో భారత జెండాని ఎగరవేశారని విద్యార్థులకు తెలిపారు. క్రీడాకారులు అందరూ ఆయనను ఆదర్శంగా తీసుకొని క్రీడల్లో మరింత రాణించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు కిరణ్,వెంకటేష్, గోపాల్,నరేష్, చందర్,గోవింద్, అరుణ, స్వరూప,స్వాతి,ఇందు,మంజుల, పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఎన్నికల 2025 ఓటర్ లిస్ట్ వెరిఫికేషన్ సమావేశం

### పరిశీలించి అభ్యంతరాలు ఉంటే తెలియపరచాలి.... అడిషనల్ కలెక్టర్ భాస్కరరావు



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పంచాయతీ ఎన్నికల 2025 ఓటర్ లిస్ట్ వెరిఫికేషన్ తదితర అంశాలపై అడిషనల్ కలెక్టర్ భాస్కర్ రావు ఇన్చార్జ్ డిపిఓ విష్ణువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరిగింది జిల్లా లోని 17 మండలాలు 427 గ్రామపంచాయతీలు 3704 వార్డులకు సంబంధించిన ఓటర్ లిస్ట్ లు రడిచేయడం జరిగింది వాటిని పరిశీలించిన తర్వాత అభ్యంతరాలు ఉంటే తెలుపగలరని కలెక్టర్ కొరడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో బి ఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణ రెడ్డి, ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగడి సునీత రెడ్డి, టౌన్ అధ్యక్షులు ఏవి కిరణ్, మాజీ మున్సిపల్ చైర్మన్, అంజనేయులు, కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సిరికొండ శివకుమార్, సిపిఐ జిల్లా కార్యదర్శి ఏశాల అశోక్, MD ఇమ్రాన్ BJP జిల్లా నాయకులు చంద మహేందర్ గుప్తా అఖిలపక్షం నాయకులు పాల్గొన్నారు

## దేవాలయాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తా.

### సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

కల్వకుర్తి ఆగస్టు 29 వార్త మిర్రర్ ప్రతినిధి:- కల్వకుర్తి నియోజకవర్గ కడ్తాల్ మండలంలోనికానుగుబావి తండా పర్యటనలో బాగంగానిర్మాణంలో ఉన్న తుల్జా భవాని దేవాలయాన్ని సందర్శించిన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఆయనమాట్లాడుతూ కానుగుబావి తండా తుల్జా భవానీ మాత దేవాలయ అభివృద్ధికి తండా ప్రజల కోరిక మేరకు ఇచ్చిన హామీ మేరకు తన వంతు సహకారంగా ఆలయ మొదటి దశ నిర్మాణానికి రూ.ఒక లక్ష (1,00,000) రూపాయలు విరాళం అందజేయడం జరిగిందని అలాగే ఆలయ చివరి దశ నిర్మాణంలో బాగంగా ఆలయ పెయింటింగ్ పనులను పూర్తి చేసి అభివృద్ధికి తోడ్పాటును అందిస్తానని తెలియజేశారు.ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ తుల్జా భవానీ మాత ఆలయాభివృద్ధికి అడిగిన వెంటనే మొదటగారూ.ఒక లక్ష రూపాయల విరాళం అందజేశారని మళ్ళీ దేవాలయానికి ఎంతో ఖర్చుతో కూడుకున్న మొత్తం పెయింటింగ్ పనుల పూర్తి చేయుటకు హామీ ఇచ్చారని ఈ సందర్భంగా వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తు, వారు తన ప్రయాణంలో గొప్ప స్థానాలను చేరుకోవాలని కోరుకుంటున్నామని తెలియజేశారు.ఈ



కార్యక్రమంలోజిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బీక్య నాయక్,ఉప సర్పంచ్ పాండు నాయక్,ఆలయ కమిటీ సభ్యులు బీచ్య నాయక్,నరేష్,రాజు శ్రీను,రతన్,శివ,మహేష్,ప్రవీణ్,రాంచందర్, సేవ్యా, శంకర్, యువజన కాంగ్రెస్ జిల్లా నాయకులు రాజేష్,తాలూకా ఉపాధ్యక్షులు ఇమ్రాన్ బాబా,మండల అధ్యక్షులు బోసు రవి,పట్టణ అధ్యక్షులు కిరణ్ లతో పాటు పాల్గొన్నారు.

## ఘనంగా తెలుగు భాషా దినోత్సవం భాషా బోధకులకు సన్మానం

మిర్యాలగూడ, ఆగస్టు29:-( వార్త మిర్రర్) : వ్యవహారిక భాష ఉద్యమ పితామహులు ఆచార్య గిడుగు రామ్మూర్తి పంతులు జయంతిని తెలుగు భాషా దినోత్సవం గా నిర్వహించుకోవడం జరుగుతుంది.అందులో భాగంగాఈరోజు తెలుగు భాష బోధకులను మేరెడ్డి రామచంద్రారెడ్డి గ్రంథాలయ పతంజలి యోగ గురూజీ పోలిశెట్టి లక్ష్మయ్య గారి ఆధ్వర్యంలో సన్మానించడం జరిగింది. ఈ సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన యామిని వెంకటేశ్వర్లు గారు మాట్లాడుతూ తెలుగు భాష ప్రపంచ దేశాల్లో అభివృద్ధి చెందాలని దానికోసం పోరాటం చేసిన మహానుభావుడు అయినా గిడుగు రామ్మూర్తి గారి జయంతి సందర్భంగా ఈరోజు మనము అందరం తెలుగు భాష దినోత్సవం జరుపుకుంటున్నామని తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా తెలుగు భాషా పండితులు మరియు విద్యాలయాల్లో తెలుగు బోధించే ఉపాధ్యాయులను సన్మానించడం జరిగింది. సన్మాన గ్రహీతలుగా గుడిపాటి కోటయ్య, మధుసూదన్ రెడ్డి, కృష్ణవేణి, శోభారాణి, ఇందిర, స్రవంతి గార్లను సన్మానించడం జరిగింది. కే రాచయ్య, గోవర్ధన్ రెడ్డి, శంకర్ నాయక్, నరేందర్, సూర్యారావు, వరలక్ష్మి, శివశంకర్, సుజాత, సుస్మిత, తులసి, వీరారెడ్డి, సుదర్శన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు





## రాబోయే ఎలక్షన్లలో బిఆర్ఎస్ పార్టీ నాయకుల గెలుపే లక్ష్యంగా పనిచేయాలి సబితా ఇంద్రారెడ్డి

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి .... ఆగస్టు 29 ..మహేశ్వరం నియోజకవర్గం లోని మహేశ్వరం మండలం లోకల్ బాడీ ఎలక్షన్స్ దృష్ట్యా బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలతో సమీక్ష సమావేశం నిర్వహించిన మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గ శాసనసభ్యురాలు పి.సబితా ఇంద్రారెడ్డి జరగబోయే లోకల్ బాడీ ఎలక్షన్ దృష్టిలో పెట్టుకొని నాయకులకు కార్యకర్తలకు సలహాలు సూచనలు చేస్తూ మండలంలో జెడ్పిటిసిలు, ఎంపీటీసీలు, సర్పంచులు, వార్డు నెంబర్లతో సహా ప్రతిఒక్క స్థానంలో ఒక్కరే అభ్యర్థి నిలబడాలి ఆ నిలబడ్డ అభ్యర్థిని గెల్చుకునే ప్రయత్నం చేయలన్నారు...అలాగే ఓటర్ లిస్ట్ ల విషయమై నాన్ లోకల్ ఓట్లను గుర్తించి ఎంపీడీవో కి నివేదిక అందజేసి వాటిని ఎట్టి పరిస్థితుల్లో తొలగించే విధంగా చర్యలు తీసుకోమని చెప్పామన్నారు..అలాగే బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆంగోత్ రాజు నాయక్ మాట్లాడుతూ మా మహేశ్వరం మండలంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి ప్రతి ఒక్క అభ్యర్థిని గెలిపించుకొని సబితా ఇంద్రారెడ్డి కి బహుమతిగా ఇస్తామన్నారు..ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ మంచే పాండు యాదవ్ గారు, పిఎసిఎస్ వైస్ చైర్మన్ ది వెంకటేశ్వర్ రెడ్డి , బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు...



## బాలల హక్కుల పరిరక్షణపై అవగాహన

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఆగస్టు 29

చౌటుప్పల్ మండలం లోని ఎస్ లింగోటం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో " జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ " వారి సౌజన్యంతో బాల్య వివాహాలు లేని భారతదేశం కోసం స్కోప్ సంస్థ ఆధ్వర్యంలో" బాలల హక్కుల పరిరక్షణ" లో భాగంగా విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం బాల్య వివాహాలు నిర్మూలన కోసం విద్యార్థులు,ఉపాధ్యాయులతో ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా స్కోప్ మండల కోఆర్డినేటర్ బి నరసింహ రాజు మాట్లాడుతూ విద్యార్థులను ఎవరైనా వేధించిన,బాల్య వివాహాలు చేసినట్లయితే 1098,100/112 టోల్ ఫ్రీ నెంబర్లకు కాల్ చేయాలని స్థానిక అంగన్వాడి టీచర్స్, ఆశ వర్కర్స్, తహసిల్దార్ విలేజి సెక్రెటరీ, పాఠశాల ఉపాధ్యాయులకు సమాచారం చేరవేయాలని కోరారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్ పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ బడి, ఈడు పిల్లలంతా బడిలోనే ఉండాలని, బాల వివాహాలు నిర్మలనకు ప్రతిజ్ఞ చేయించడంతోపాటు అవగాహన కల్పించిన స్కోప్ సంస్థ నిర్వాహకులకు కృతజ్ఞలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎండి కాజా షరీఫ్, కే సోని, కే విజయ, ఎండీ నజీమైన్నిసా, తిరుమల బ్రహ్మచారి పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.




## శ్రీనిధి స్కూల్ ఆఫ్ ఎక్సలెన్సీలో తెలుగు భాష దినోత్సవ మరియు స్పోర్ట్స్ డే వేడుకలు...

కొండాపూర్ వార్త మిర్రర్: కొండాపూర్ డివిజన్ శ్రీరామ్ నగర్ కాలనీ "బి. బ్లాకు లో లేనిదే స్కూల్ ఆఫ్ ఎక్సెన్స్ లో తెలుగు భాషా దినోత్సవం వేడుకలు జరుపుకున్నారు. స్కూల్ ప్రిన్సిపాల్ సుధా మాట్లాడుతూ . గురజాడ గుర్రం జాషువా. శ్రీ శ్రీ దాశరధి కృష్ణమా చార్య, రంగాచార్య. సినారె. కృష్ణ దేవారాయాలు. బ్రాహ్మణ పోతన్న వంటి కవులను సాహితీ పోషకులు. భాష పరిశోధకుల చిత్రపటాలు ప్రదర్శించి వారి గురించి తెలియజేయడం జరిగింది అని అన్నారు. గిడుగు రామ్మూర్తి పంతులు గ్రాంధికములో ఉన్న సాహిత్యాన్ని ప్రజల వాడక భాషలోకి తీసుకొచ్చారని తెలుగు భాష కోసం 30 సంవత్సరాల ఉద్యమం చేశారని దేశభాషలందు తెలుగు లెస్స . తేనె కన్నా తీయనిది తెలుగు భాష అని శ్రీకృష్ణదేవరాయలు మెచ్చుకున్నారని అమ్మ నేర్పిన భాష అమ్మలాంటి తెలుగు భాషను ఎవరు మరువకూడదని ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ తెలిపారు. విద్యార్థినీ విద్యార్థులతో స్పోర్ట్స్ డే వేడుకలు నిర్వహించారు పిల్లల ఎదుగుదలకు ఆటలు ఎంతో ఉపయోగపడుతుందని చదువుతోపాటు పిల్లలకు ఆటలు ఎంతో అవసరమని మానసికంగా శరీరకంగా కలిగే లాభాల గురించి తెలిపారు, కార్యక్రమంలో అధ్యాపకులు. పి టి సురేందర్. విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## వర్షంతో దెబ్బతిన్న డ్రైనేజీ సమస్యలపై ఎంపీడీవో పరిశీలన

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఆగష్టు 29

జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని భూపతిపూర్ గ్రామ ఎస్సార్ ఎస్ పి కాల్వ తూముల వద్ద చెత్తా చెదారం చేరడంతో దీనికి తోడుగా అధిక వర్షం పడడంతో కాలువ సామర్థ్యానికి మించి నీరు చేరడంతో ఎక్కువైన నీరు 9 వ,10వ వార్డులో నీరు ప్రవహించి ఇండ్లలో చేరాయి. ఈ విషయం మేర కాలనీ వాసులు గ్రామ కార్యదర్శి హరికృష్ణకి వినతి పత్రం అందించాలని వెళ్లే సమయంలో వరద ప్రభావిత గ్రామాలను సందర్శించే క్రమంలో భూపతిపూర్ గ్రామానికి వచ్చిన ఎంపీడీవో చిరంజీవికి వినతి పత్రం అందించారు. తక్షణమే ఎంపీడీఓ చిరంజీవి కార్యదర్శి హరికృష్ణ, స్థానిక నాయకులు గుర్రం మహేందర్, జక్కుల సాగర్ తో కలిసి 9వ వార్డు 10 వ వార్డు సందర్శించారు. కాలనీవాసులతో మాట ముచ్చట జరిపి వారి సమస్యలు తెలుసుకున్నారు. కాలనీ వాసుడైన కోరుట్ల రాజశేఖర్ మాట్లాడుతూ ఎంపీడీవో చిరంజీవికి సమస్యను వివరించడం జరిగిందని, కాలనీ వాసులు అందరూ కలిసి ఒక నిర్ణయానికి వచ్చి ఏ చోట నుండి డ్రైనేజీ వేస్తే నిన్నటి జరిగిన సంఘటన పునరావృతం కాకుండా ఉంటుందో తెలిపితే ఆ విధంగా డ్రైనేజీ నిర్మాణం సంబంధిత అధికారులతో చేపిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చిరంజీవి, కార్యదర్శి హరికృష్ణ, ఫీల్డ్ అసిస్టెంట్ మహేష్, నాయకులు గుర్రం మహేందర్, జక్కుల సాగర్ కాలనీవాసులు కోరుట్ల రాజశేఖర్,అజయ్, రాజన్న, చంద్రయ్య తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ పార్టీ తోనే అభివృద్ధి సాధ్యం.....

# కాంగ్రెస్ పార్టీ నాయకులు భీమిడి ప్రదీప్



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమని చౌటుప్పల్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు భీముడి ప్రదీప్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గ శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో మునుగోడు నియోజకవర్గంలో అన్ని మండలాలు అన్ని అభివృద్ధి చెందుతాయని. ముఖ్యంగా విద్యా వ్యవస్థలో కొత్త దనాన్ని చూపెడుతున్నామన్నారు. మునుగోడు నియోజకవర్గంలో ప్రతి మండలం పైన ప్రత్యేక శ్రద్ధ, ముఖ్యంగా చౌటుప్పల్ మున్సిపాలిటీ,మండలం, అన్ని రంగాలలో ముందు ఉండేటట్లు ఒక ప్రణాళికబద్ధంగా అభివృద్ధి చేసుకుంటూ ముందుకు వెళుతున్న మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అని అన్నారు



## విజ్ఞం హై స్కూల్ లో ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఆగష్టు 29

జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని విజ్ఞం హై స్కూల్ లో మేజర్ ధ్యాన్ చంద్ జయంతి ని పురస్కరించుకుని జాతీయ క్రీడాదినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రిన్సిపల్ ఎద్దండి ముత్యంపు రాజురెడ్డి పాల్గొని వివిధ రకాల క్రీడల గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. వారు మాట్లాడుతూ క్రీడలు విద్యార్థులకు శారీరకంగా మరియు మానసికంగా ధ్రుడంగా ఉండడానికి దోహదపడతాయని, మేజర్ ధ్యాన్ చంద్ హాకీ క్రీడలో అంత్యంత ప్రతిభతో ఒలింపిక్స్ లో దేశానికి స్వర్ణ పథకాలు సాధించారని, ఎటువంటి ప్రలోబాలకు లొంగకుండా ధ్యాన్ చంద్ దేశం కోసం తన క్రీడాజీవితాన్ని అంకితం చేశారని,అదే విధంగా నేటి విద్యార్థులు, యువత ఎటువంటి చెడు వ్యసనాలకు బానిస కాకుండా, చదువుతో పాటు క్రీడల్లో రాణించి, తల్లిదండ్రులకు, పాఠశాలకు మరియు దేశానికి మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమం లో పాఠశాల డైరెక్టర్ నివేదిత రెడ్డి, ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



## రాయికల్ లో ఘనంగా బలరామ జయంతి- రైతు దినోత్సవం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఆగష్టు 29 : జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని శివాజీ విగ్రహం వద్ద భారతీయ కిసాన్ సంఘ్ ఆధ్వర్యంలో బలరామ జయంతి... రైతు దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బలరాముని చిత్రపటానికి పూలమాలలు వేసి... జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా భారతీయ కిసాన్ సంఘ్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా జోనల్ అధ్యక్షులు రావుల లింగారెడ్డి మాట్లాడుతూ భగవాన్ బలరాముడు వ్యవసాయానికి అధిష్టాన దేవత. భగవాన్ బలరాముని చేతిలో నాగలి, ముసలము (రోకలి బండ) ఆయుధంగా ఉంటాయి. భగవాన్ బలరాముని వంశస్థులు భూ సంపదను పెంచి పోషిస్తూ రక్షించే వారు. భగవాన్ బలరాముడు స్వయంగా గో ఆధారిత వ్యవసాయం చేసి, పండించిన ఆ పంటలను ముసలము (రోకలి బండ) ద్వారా, ఆహారముగా వినియోగించు కోవడానికి అనుకూలంగా తయారు చేయడం వల్ల, ఆ ధాన్యం విలువ పెరిగి, రైతులకు అధిక ఆదాయం వచ్చేది. దీనినే పండించిన పంటకు విలువ జోడించడం అంటాము. అందువల్ల నే మనం భగవాన్ బలరాముడు పుట్టినరోజున రైతు దినోత్సవం జరుపుకుంటాము అన్నారు. ఈ కార్యక్రమం లో భారతీయ కిసాన్ సంఘ్ జగిత్యాల జిల్లా విద్యుత్ ప్రముఖ్ తిరుమల శంకర్, రైతులు ఏద్దండి లింగారెడ్డి, పాతూరి లింగారెడ్డి, కుర్మ మల్లారెడ్డి, గన్నవరం గంగాధర్, తోకల నరేష్, ఆకుల మహేష్, వట్టిమళ్ళ శ్రీనివాస్, రైతులు పాల్గొన్నారు.



## నేచర్ నివాస్ డెవలపర్స్ ఆఫీసులో

# ఘనంగా గణపతికి పూజలు

### వ్యాపార రంగంలో యువత
### అవకాశాలు కల్పించుకోవాలి... సికిలమెట్ల శ్రీహరి

ఎల్ బి నగర్ వార్త మిర్రర్ ప్రతినిధి : ఎల్ బి నగర్ నేచర్ నివాస్ డెవలపర్స్ కార్యాలయంలో నెలకొల్పిన విగ్నేశ్వరునికి నేచర్ నివాస్ డెవలపర్స్ సి,ఎండి సికిలమెట్ల శ్రీహరి ఆఫీస్ సిబ్బంది గణపతి స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా అనంతరం సంస్థ ఎండి సీకిలమెట్ల శ్రీహరి మాట్లాడుతూ విద్య, ఉద్యోగ, వ్యాపారంగా రకరకాల వత్తిళ్లతో సతమతమయ్యే వారికి గణపతి నవరాత్రులు సరికొత్త ఉత్సాహాన్ని అందించాలని, ఆరాధన, ప్రార్థన, ఏకాగ్రత, ధ్యానం అనేది సుప్త చేతనావస్థను పరిశుద్ధం చేస్తాయి మనసులో సత్యతను ధైర్యాన్ని శక్తిని పెంచి వ్యక్తుల స్వభావాన్ని తీర్చిదిద్దుతాయి మనిషి ఎప్పుడు ఒంటరి కాదు సామాజిక చైతన్యంతో ముందడుగు వేస్తేనే ప్రగతి సాధ్యమని మన పండుగలు నిరూపిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో నేచర్ నివాస్ డైరెక్టర్స్ గోల్లూరి గణేష్ నగర్, ఏలే భాస్కర్, ఆఫీస్ సిబ్బంది కల్లెట్ల నర్సింగ్ సాగర్, రమేష్ చారి, పవన్ తదితరులు పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు

# స్కూల్ యాజమాన్యాలతో సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసుల సమన్వయ సమావేశం





శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : స్కూల్ ట్రాన్స్ పోర్టేషన్ కు సంబంధించిన ట్రాఫిక్ నిర్వహణ, ట్రాఫిక్ సమస్యలపై శుక్రవారం సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ లోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో మాదాపూర్ జోన్ పరిధిలోని స్కూల్లో యాజమాన్యాలతో సైబరాబాద్ జాయింట్ సిపి ట్రాఫిక్ డా. గజారావు భూపాల్, ఐ.పి.ఎస్., ఇతర ట్రాఫిక్ సిబ్బందితో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో చర్చించిన ముఖ్య అంశాలు:స్కూల్ వాహనాలను ఎక్కువ మంది విద్యార్థులు వినియోగించేలా స్కూళ్ల యాజమాన్యాలు ప్రోత్సహించాలి. ప్రైవేట్ కార్ల వినియోగం తగ్గించేలా తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలి.రద్దీ ఎక్కువ గా వుండే సమయాల్లో స్కూల్ పక్కన, %ఖ%-టర్న్ తీసుకునే ప్రాంతాల్లో ప్రధానంగా ట్రాఫిక్ సమస్య ఉంది. తదనుగుణంగా స్కూల్ ట్రాన్స్ పోర్టేషన్ వాహనాలకు ప్రణాళిక వేసుకోవాలి. ముఖ్యంగా ఒకే మార్గంలో ఎక్కువ స్కూల్ వాహనాల రద్దీ పెరగకుండా తగిన ఏర్పాట్లు చేసుకోవాలి. తల్లిదండ్రులు ప్రైవేట్ వాహనాల వినియోగాన్ని తగ్గిస్తే, స్కూల్ పరిసర ప్రాంతాలలో ట్రాఫిక్ సమస్య కొంతమేర తగ్గే అవకాశం ఉంది అన్నారు.స్కూల్ సమయాల వేళలో వ్యత్యాసం పాటించడం వలన రోడ్లపై వాహనాల రద్దీని తగ్గించవచ్చు. స్కూల్ యాజమాన్యాలు కార్ పోలింగ్ పై తల్లిదండ్రులకు అవగాహన కల్పించడం ద్వారా వాహనాల రద్దీని తగ్గించే అవకాశం ఉంది. బస్సు డ్రైవర్లకు నిరంతరం ఆల్కహాల్ పరీక్షలు నిర్యాహించాలి. తద్వారా విద్యార్థులకు సురక్షితమైన ప్రయాణం కల్పించవచ్చు. స్కూల్ విద్యార్థుల తల్లిదండ్రులకు ఆయా సంబంధిత స్కూలు యాజమాన్యాలు స్పష్టమైన ప్రయాణ మార్గాలు, మార్గదర్శకాలు సూచించాలి. పాఠశాల యాజమాన్యం, విద్యార్థుల తల్లిదండ్రులు మరియు ట్రాఫిక్ పోలీసులు కలిసి సమర్థవంతమైన, సురక్షిత ట్రాఫిక్ నిర్వహణలో భాగస్వామ్యం అవ్వాలి అన్ని అన్నారు. ఈ సమావేశంలో మాదాపూర్ ట్రాఫిక్ డీసీపీ సాయి మనోహర్, మాదాపూర్ ట్రాఫిక్ ఏసీపీ చంద్రశేఖర్ రెడ్డి, ఎస్ సీ ఎస్ సీ సీఈఓ నావేద్ ఖాన్, శాంతా మరియా ఇంటర్నేషనల్ స్కూల్, ఫినిక్స్ గ్రీన్స్ ఇంటర్నేషనల్ స్కూల్, గ్లోబల్ ఎడ్జ్ స్కూల్ నార్సింగి, ఢిల్లీ పబ్లిక్ స్కూల్ నానక్ రామ్ గూడ, చిరెక్ ఇంటర్నేషనల్ స్కూల్ మజీద్ బండ, మెరీడియన్ స్కూల్ మాదాపూర్, ఓక్ రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్ నానక్ రామ్ గూడ, ఎన్ ఏ ఎస్ ఆర్ స్కూల్ గచ్చిబౌలి, శ్రీనిధి ఇంటర్నేషనల్ స్కూల్, బిర్లా ఓపెన్ మైండ్స్ ఇంటర్నేషనల్ స్కూల్, పల్లవి ఇంటర్నేషనల్ స్కూల్, తదితర స్కూల్ యాజమాన్యాలు పాల్గొన్నారు.

# శ్రీ భద్రకాళి అమ్మవారి ఆలయంలో
# నాగవేళ్ళి సాయి శ్రీశాంత్ జయంతి వేడుకలు,భక్తులకు ప్రసాద వితరణ

### అమ్మవారికి సారె సమర్పణ,పలు పాఠశాలల్లో విద్యార్థులకు నిత్యావసర వస్తువులు, అందజేత






యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : ప్రముఖ సామాజికవేత్త, ఎన్ఎస్ ఎస్ఎస్ఎఫ్ మీడియా చీఫ్ ఎడిటర్,ఎన్ఎస్ఎస్ ఫౌండేషన్ అధినేత నాగవేళ్ళి సరితనరేంద్ర సాగర్ లో చిన్న కుమారుడు నాగవేళ్ళి సాయి శ్రీశాంత్ జయంతి వేడుకల్ని కుటుంబ సభ్యులు, వరంగల్ పట్టణ కేంద్రంలో పలు పాఠశాలల్లో, అనాధ శరణాయాల్లో, దేవాలయాల వద్ద సేవా కార్యక్రమాలను నిర్వహించారు. శ్రీ భద్రకాళి అమ్మవారి ఆలయంలో శ్రీ భద్రకాళి అమ్మవారికి సారే సమర్పించి, ఆలయానికి వచ్చిన భక్తులకు ప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. అన్నప్రసాద కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు, పెద్దలు మాట్లాడుతూ వరంగల్ తో పాటు రెండు తెలుగు రాష్ట్రాల్లో గత 8 సంవత్సరాలుగా ఎన్ఎస్ఎస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ, తన కుమారుడు నాగవేళ్ళి సాయి శ్రీశాంత్ జ్ఞాపకార్థం ఈరోజు ప్రసాద వితరణ,పేద విద్యార్థులకు నిత్యావసర వస్తువులు అందజేయడం, విద్యార్థులకు అల్పాహారం అందజేయడం మొదలగు కార్యక్రమాలు చేయడం హర్షణీయమని అన్నారు.



## అందెల నివాసానికి కేంద్ర మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి .... ఆగస్టు 29 .. కేంద్ర మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి మహేశ్వరం నియోజకవర్గ పర్యటనలో భాగంగా శుక్రవారం రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్, మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు నివాసానికి విచ్చేసిన సందర్భంగా శ్రీరాములు ఘన స్వాగతం పలకడం జరిగింది. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ రాష్ట్ర అధికార ప్రతినిధి గంగాపురం వెంకట్ రెడ్డి మాజీ జిల్లా అధ్యక్షులు బొక్క నరసింహారెడ్డి అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు, మాజీ ప్రజాప్రతినిధులు మరియు వివిధ మోర్చాల నాయకులు పాల్గొన్నారు.



## అల్లీపూర్ ఉన్నత పాఠశాల విద్యార్థులచే 2కె రన్

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఆగష్టు 29 : జగిత్యాల జిల్లా రాయికల్ మండలం అల్లీపూర్ హాకీ మాంత్రికుడు ధ్యాంచంద్ జన్మదినం సందర్భంగా జాతీయ క్రీడా దినోత్సవంను అల్లీపూర్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం రోజున ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. ఇందులోభాగంగా విద్యార్థులచే ప్రతిజ్ఞ తో పాటు ప్రధానోపాధ్యాయులు పోరండ్ల కిరణ్ జెండా ఊపి 2కె రన్ ప్రారంబించారు. ఈ కార్యక్రమంలో పి.డి.కృష్ణప్రసాద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు
## బిల్లులు చెల్లించి ఇండ్ల నిర్మాణాలను పూర్తి చేయించాలి

మిర్యాలగూడ, ఆగస్టు 29:- (వార్త మిర్రర్) మిర్యాలగూడ శాసనసభ నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులకు వెంటవెంటనే బిల్లులు చెల్లించి పనులు పూర్తి చేయాలని శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్, జిల్లా అదనపు కలెక్టర్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్ లు కోరారు. మిర్యాలగూడ సబ్ కలెక్టరేట్ లో నియోజకవర్గ వ్యాప్తంగా ఇందిరమ్మ ఇళ్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న లబ్ధిదారులకు త్వరగా బిల్లులు విడుదల చేసి లబ్ధిదారులు త్వరగా ఇళ్లు నిర్మాణం పూర్తి చేసుకునేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.. అలాగే పలు కారణాల వలన పెండింగ్ లో ఉన్న బిల్లులను పరిశీలించి విడుదల చేయాలని సూచించారు. సమావేశంలో మిర్యాలగూడ, వేములపల్లి, అడవిదేవులపల్లి దామరచర్ల తహసీల్దార్లు ఎస్, సురేష్ కుమార్, జవహర్ లాల్, పుష్పలత, ఎంపీడిఓలు ఎం.శేషగిరిశర్మ, డి. జితేందర్ రెడ్డి, మాతంగి రమేష్, పద్మ, సంగీత పంచాయతీ రాజ్, గృహనిర్మాణ శాఖ ఎఇలు %వ%పలువురు అధికారులు పాల్గొన్నారు ..





## శ్రీలక్ష్మీనర్సింహాస్వామి కల్యాణ మహోత్సవంలో ఎంపీ రఘువీర్, ఎమ్మెల్యే బిఎల్ఆర్, ఎమ్మెల్సీ శంకర్, కోటిరెడ్డి, అదనపు కలెక్టర్ అమిత్

మిర్యాలగూడ , ఆగస్టు 29:-( వార్త మిర్రర్) దామరచర్ల మండలం వాడపల్లి గ్రామంలో ప్రసిద్ధ శ్రీ లక్ష్మినరసింహస్వామి దివ్య క్షేత్రంలో శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి కళ్యాణ మహోత్వంలో నల్గొండ పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి దంపతులు, ఎమ్మెల్సీలు కె.శంకర్ నాయక్, కోటిరెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్, ఎమ్మెల్యే తనయులు నూతన దంపతులు బత్తుల సాయి ప్రసన్న వెన్నెల స్వామి వారి కళ్యాణం అంగరంగ వైభవంగా కన్నుల పండుగగా నిర్వహించారు. కార్యక్రమంలో వేలాది మంది భక్తులు కళ్యాణ మహోత్సవం వీక్షించి స్వామి వారి ఆశీస్సులు పొందారు. అనంతరం విచ్చేసిన భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు.

## పదోన్నతులు కల్పించిన ముఖ్యమంత్రి కి, ప్రభుత్వానికి కృతజ్ఞతలు...

### ఆర్.యు.పి.పి రాష్ట్ర శాఖ సహాధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్...



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఆగష్టు 29

రాష్ట్ర వ్యాప్తంగా గత సంవత్సరం భాషా పండితుల అప్ గ్రేడేషన్ అనంతరం మిగిలిపోయిన హిందీ, తెలుగు, ఉర్దూ తదితర భాషా పండితులతో పాటు ఉపాధ్యాయులకు కూడా న్యాయ పరంగా ఎన్ని ఆటంకాలు, సమస్యలు ఉన్నా అధిగమించి స్కూల్ అసిస్టెంట్ గా ప్రమోషన్లు కల్పించిన పండిత బాంధవులు ముఖ్యమంత్రి కి, రాష్ట్ర ప్రభుత్వానికి రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్తు సంఘ పక్షాన పక్షాన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని రాష్ట్ర శాఖ సహాధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్ తెలిపారు. అదేవిధంగా 2024 డీఎస్సీ ద్వారా నియామకమైన భాషా పండితులను కూడా అప్గ్రేడ్ చేసి అప్గ్రేడేషన్ ప్రక్రియను సంపూర్ణం చేయాలని కోరారు. గత 20-25 సంవత్సరాల నుండి భాషా పండితుల పదోన్నతుల సమస్యల సాధన ప్రక్రియ లో 2002 నుండి రాయికల్, మల్లాపూర్ మండల శాఖ, జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శి గా, రాష్ట్ర శాఖ సహాధ్యక్షులుగా చేసిన ఎనలేని పోరాటం, ఉద్యమం ఎంతో అనుభూతిని కలిగించిందని స్వామి యాదవ్ అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు యం.డి అబ్దుల్లా, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుళ్ళపల్లి తిరుమల కాంతి కృష్ణ, రాష్ట్ర కోశాధికారి నాగుల బిక్షపతి, రాష్ట్ర కార్యవర్గానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దండె రాజేందర్, చంద సత్యనారాయణ, కటుకం నరేందర్, అన్యారంభట్ల సూర్య నారాయణ, రాజేశం, నేరెళ్ళ శ్రీకాంత్, సురేష్, నరహరి తదితరులు పాల్గొన్నారు.



## కాప్రా ప్రెస్ క్లబ్‌లో ఘనంగా వినాయక చవితి వేడుకలు

### పూజలో పాల్గొన్న ప్రజా ప్రతినిధులు,నేతలు

కాప్రా,వార్తా మిర్రర్,ఆగస్టు29:వినాయక చవితి వేడుకలలో భాగంగా కాప్రా ప్రెస్ క్లబ్ కార్యాలయంలో మూడవ రోజు (శుక్రవారం) పూజా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్,మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి ధన్ పాల్ రెడ్డి,పావని,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,డాక్టర్ ఏ.ఎస్.రావు నగర్ డివిజన్ మాజీ అధ్యక్షుడు కొత్త అంజిరెడ్డి, గడ్డం యాదగిరి గౌడ్,కమలానగర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు బొజ్జ రాఘవరెడ్డి, చర్లపల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సింగిరెడ్డి వెంకట్ రెడ్డి తదితరులు పూజలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వినాయక చవితి పండుగ ఐక్యత,సాన్నిహిత్యం,సాంప్రదాయాలను ప్రతిబింబించే పండుగ ఇలాంటి వేడుకలు సమాజంలో ఆధ్యాత్మికతతో పాటు బంధాలను మరింత బలపరుస్తాయి అన్నారు.ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని,వినాయకుని ఆశీస్సులు అందరికీ కలగాలని ఆకాంక్షించారు. కాప్రా డివిజన్ భాగ్యనగర్ ఉత్సవ సమితి కన్వీనర్ రేగళ్ల సతీష్ రెడ్డి భక్తులకు ప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బి.అశోక్,ఎంపల్లి పద్మారెడ్డి, కాప్రా ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షుడు శనిగరం అశోక్,పటేల్ నర్సింహులు,రామచంద్ర మూర్తి,డి.శ్రీనివాసరావు, ఓ.నర్సింహ,నిరంత్,గంగి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## రాథచక్రం సౌండ్ సిస్టందాతగా తేరటుపల్లి మాజీ సర్పంచ్ వీరమల్ల శ్రీశైలం

ప్రత్యేక ప్రతినిధి( వార్త మిర్రర్) ఆగస్టు 29:ఘట్టుప్పల్ యూత్ అసోసియేషన్ కి రాధ చక్రం దాత తేరటుపల్లి మాజీ సర్పంచ్ వీరమల్ల శ్రీశైలం 90000 నగదు మద్దెలమ్మ నగర్ గణపతి విగ్రహానికి సౌండ్ సిస్టం ఇవ్వడం జరిగింది .ఇటి కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొనరు.



## దేవాన్ష్ మొదటి పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు బాత్క అశోక్ యాదవ్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం ముత్తిరెడ్డిగూడెం వాసవిలో పసుల నందీశ్వర్ యాదమ్‌భవాని ఇలా కుమారుడు దేవాన్ష్ మొదటి పుట్టినరోజు వేడుకల్లో పాల్గొని దేవాన్ష్ ను ఆశీర్వదించిన అనాజిపురం బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు బాత్క అశోక్ యాదవ్, ముత్తిరెడ్డిగూడెం మాజీ సర్పంచ్ కొండ స్వామి, మాజీ ఎంపీటీసీ రాంపల్లి కృష్ణ, పసుల నందీశ్వర్ యాదవ్ బంధుమిత్రులు పాల్గొన్నారు

# వ్యవసాయ కార్యాచరణ ప్రణాళిక లేకనే యూరియా కొరత

### రైతుల ఇబ్బందులను తొలగించాలి

### ప్రబలే విషజ్వరాలను అరికట్టాలి

### బత్తాయి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

### మాజీ ఎమ్మెల్యే జూలకంటిరంగారెడ్డి



మిర్యాలగూడ ఆగస్టు 29:- (వార్త మిర్రర్) ఽంద్ర ప్రభుత్వం వివక్ష వైఖరి చూపడం, రాష్ట్ర ప్రభుత్వం ముందస్తు వ్యవసాయ ప్రణాళిక లేకపోవడం వలన, బఫర్ స్టాక్ లేనందున ఖరీఫ్ సీజన్ రాష్ట్రంలో యూరియా కొరత ఏర్పడిందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక సిపిఎం కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో 15 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అవసరం ఉండగా కేంద్ర ప్రభుత్వం కేవలం 9.8 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా మాత్రమే కేటాయించిందని ఇందులో ఇప్పటి వరకు కేవలం 5 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అందించారని చెప్పారు. కేంద్ర ప్రభుత్వానికి రాజకీయ ప్రయోజనాలు తప్ప దేశ ప్రజల, రైతు అభివృద్ధి లేదని విమర్శించారు. బిజెపి ప్రభుత్వాలు లేని రాష్ట్రాలలో రాజకీయ కక్షతో పట్టించుకోవడంలేదని ఆరోపించారు. ముందుగానే బఫర్ స్టాక్ నిల్వ చేసుకోవాల్సినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం అలా చేసుకోకపోవడం వల్ల ఇప్పుడు యూరియా కొరత ఏర్పడిందని, దీనివలన రైతులు క్యూలో రోజుల తరబడి నిలబడి అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు అవసరమైన యూరియా తెప్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఇటీవల కురిసిన అకాల వర్షాలు, వరదల కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారని అనేక ఇండ్లు కోల్పోయి నిరాశ్రయులైనారన్నారు. విషజ్వరాలు, డెంగు, మలేరియా, టైఫాయిడ్ వంటి జ్వరాలు సోకి పేద, మధ్య తరగతి ప్రజలు అనారోగ్య పాలవుతున్నారని అవేదన వ్యక్తం చేశారు. వైద్య సేవలు సరిగా లేక చనిపోతున్నారని చెప్పారు. ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో వైద్య బృందాలను పంపించి వైద్య సేవలు అందించాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో అవసర మందులు, సిబ్బందిని అందుబాటులో ఉంచాలన్నారు. జ్వర పీడితులతో ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రులు కిక్కిరిసి పోతున్నాయని తెలిపారు. గ్రామీణ పేదలకు మెరుగైన వైద్యం అందించే విధంగా మొబైల్ టీంలు వెంటనే ఏర్పాటు చేయాలన్నారు. ముఖ్యంగా గ్రామాలలో స్థానిక సంస్థలు లేకపోవడం కారణంగా పారిశుధ్యం అస్తవ్యస్తంగా ఉందని దానిని మెరుగు పర్చాలన్నారు. నల్గొండ జిల్లాలో బత్తాయి రైతుల పరిస్థితి అగమ్య గోచరంగా మారిందని రోజురోజుకు బత్తాయి పంట సాగు తగ్గిపోతుందన్నారు. ప్రభుత్వం బత్తాయి పంటకు గిట్టుబాటు ధర కల్పించక, మార్కెట్ లేక, రాయితీలు ప్రోత్సాహకాలు ఇవ్వక బత్తాయి రైతులు నష్ట పోతున్నారని చెప్పారు. బత్తాయి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి ఎం.రవినాయక్, వన్, టూ టౌన్ కార్యదర్శులు డాక్టర్ మల్లు గౌతం రెడ్డి, బావాండ్ల పాండు, జిల్లా కమిటీ సభ్యులు రేమిడాల పరుశురాములు, నాయకులు అప్పారావు, నగేష్, పి.అశోక్, పాల్గొన్నారు.

## భార్యను హత్య చేసిన ఘటనలో భర్తకు జీవిత ఖైదు, 2500 రూపాయల జరిమాన

**కీలక తీర్పును వెలువరించిన**

**ప్రిన్సిపాల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి శ్రీమతి రత్న పద్మావతి....**

**నేరం చేసిన వారు ఎవరూ శిక్ష నుండి తప్పించుకోలేరు:**

**జిల్లా ఎస్పి శ్రీ అశోక్ కుమార్ ఐపిఎస్...**



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఆగష్టు 29వివరాల్లోకి వెళ్తే జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణానికి చెందిన అరిపల్లి సత్తయ్య, సుధారాణి భార్యా భర్తలు వీరికి ఇద్దరు కుమారులు. సత్తయ్య ఇంటి వద్ద ఉంటూ ఏ పని చేయకుండా నిత్యం భార్యను వేధిస్తూ ఉండేవాడు. ఇదే విషయంలో భార్యాభర్తలకు తరచూ గొడవలు కావడం జరిగింది. ఈ యొక్క గొడవల కారణంగా సుధారాణి ఇంట్లో నుండి వెళ్లిపోయి వేరే దగ్గర కిరాయి ఉంటూ జీవనం కొనసాగించేది. సుధారాణి తన కొడుకుల బాగోగులు చూసుకుంటూ ఉండేది. ఇది నచ్చని సత్తయ్య, సుధారాణికి కిరాయి ఉంటున్న ఇంటికి వెళ్లి గొడవను సృష్టిస్తూ, ఎలాగైనా చంపుతాను అని బెదిరిస్తూ ఆమెను చేతితో కొట్టేవాడు. సుమారు 5 నెలల అనంతరం కిరాయి ఇంటిని కాలి చేసి తన సొంత ఇంట్లో భర్తతో వేరుగా ఉంటూ జీవనం సాగిస్తూ ఉండేది. తేదీ 16-8-2020 రోజున సాయంత్రం 4 గంటల సమయంలో భార్యాభర్తల మధ్య గొడవ కాగా సత్తయ్య సుధారాణిని ఎలాగైనా చంపాలని ఉద్దేశంతో పదునైన ఆయుధంతో సుధారాణి గొంతు కోసి హత్య చేయడం జరిగింది. మృతురాలి కొడుకు ఫిర్యాదు మేరకు అప్పటి ఎస్సై ఆరోగ్యం నిందితుని పై కేసు నమోదు చేయగా రూరల్ ఇన్స్పెక్టర్ కృష్ణ కుమార్ ఇన్వెస్టిగేషన్ చేసి చార్జీ షీట్ దాఖలు చేసి నిందితుడు సత్తయ్య వయస్సు 57 సంవత్సరాలు ను కోర్టు లో హాజరుపరచగా సాక్షులను విచారించిన ప్రిన్సిపాల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి శ్రీమతి రత్న పద్మావతి నిందితునికి జీవిత ఖైదు తో పాటు 2500/- జరిమానా విధిస్తూ శుక్రవారం రోజు తీర్పును వెలువరించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ ... సమాజంలో నేరం చేసిన వారు ఎవరూ శిక్ష నుండి తప్పించు కోలేరని పోలీసులు, ప్రాసిక్యూషన్ వారు వ్యూహంతో న్యాయ విచారణ మరియు న్యాయ నిరూపణ జరిపి కచ్చితంగా శిక్షలు పడేలా చేస్తారని సూచించారు. పై కేస్ లో నిందితునికి శిక్ష పడటంలో కృషి చేసిన అధికారులను జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ ఐపిఎస్ ప్రత్యేకంగా అభినందించారు.

## త్రిబుల్ ఆర్ భూ నిర్వాసితులకు అండగా ఉంటాను

**ముఖ్యమంత్రితో మరోసారి మాట్లాడుతాను**

**నన్ను నమ్మండి మంచి రేటు ఇప్పించేందుకు కృషి చేస్తాను**

**ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి**



వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఆగస్టు 29

త్రిబుల్ ఆర్ భూ నిర్వాసితులకు న్యాయం జరిగే వరకు తాను అండగా నిలబడతానని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి భరోసా కల్పించారు. చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని వ్యక్తిగత క్యాంపు కార్యాలయంలో త్రిబుల్ ఆర్ భూ నిర్వాసితులు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ని కలిసి తమ ఇబ్బందులను వివరించి తమను ఆదుకోవాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ గత టిఆర్ఎస్ ప్రభుత్వం, నాయకులు పరిశ్రమల యాజమాన్యాలతో కుమ్మక్కై త్రిబుల్ ఆర్ అలైన్మెంట్ ను మార్చారన్నారు. ఆనాటి రాజకీయ నాయకులు తప్పులు చేసి తమకు ఏమీ తెలియదు అన్నట్లుగా మీతో కలిసి ధర్నాలు చేయిస్తున్నారు గత ప్రభుత్వం దివిస్ తో కుమ్మకయిందని ఎమ్మెల్యే ఆరోపించారు. మీకు నాయ్యం జరగాలనేదే నా కోరిక,మంచి రేటు ఇపించే ప్రయత్నం చేస్తానన్నారు. భూముల సేకరణ ప్రాసెస్ ఎంతవరకు వచ్చిందని ఫోన్లో అధికారులను అడిగి తెలుసుకొని కొన్ని రోజుల వరకు తాత్కాలికంగా ప్రాసెస్ ను ఆపండని అధికారులకు సూచించారు. మరొక సారి అలైన్ మెంట్ గురించి అధికారులుతో చర్చిస్తానని, రేపు అసెంబ్లీలో ముఖ్యమంత్రి తో మాట్లాడి మీ సమస్యను తెలియజేస్తానని బాధితులకు హామీ ఇచ్చారు.ఒక పార్టీకి కాదు, నేను మునుగొడు ప్రజలందరికి ఎమ్మెల్యే నని, నేను కూడా రైతు కుటుంబం నుంచి వచ్చాను, రైతుల బాధలు నాకు తెలుసన్నారు. నాపై నమ్మకం ఉంచండి మీకు న్యాయం జరిగే వరకు తాను అండగా ఉంటానని ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, నాయకులు వెన్ రెడ్డి రాజు, చిలుకూరి ప్రభాకర్ రెడ్డి, వెలగ రాజశేఖర్ రెడ్డి, పబ్బు రాజు గౌడ్, ఎండి హన్ను, బత్తుల విప్లవ్ కుమార్, మొగుదాల రమేష్, సందగళ్ళ సతీష్, బోయ దేవేందర్, సుర్వి నరసింహ, షేక్ జానీ, ఆవుల యేసు తదితరులు పాల్గొన్నారు.

## విశ్వ నియమాలు విశ్వ రహస్యాలు పుస్తకావిష్కరణ



సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఆగస్టు 29 ...డాక్టర్ నిర్మల లక్కరాజు రచన రూపకల్పన చేసిన విశ్వ నియమాలు విశ్వ రహస్యాలు పుస్తకావిష్కరణపద్మభూషణ్ డాక్టర్ వరప్రసాద రెడ్డి శాంతాబయాటిక్ స్వగృహంలో జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ వరప్రసాద్ రెడ్డి పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వరప్రసాద్ రెడ్డి భార్య వసంత, ఐఐటి సైంటిస్ట్ డాక్టర్ కొమ్ము నాగయ్య, రచయిత విశ్వ నియమాల ప్రచారకురాలు విశ్వ నియమాలు విశ్వ రహస్యాలు పుస్తక రూపకల్పన చేసి రచించి ప్రచారం చేస్తున్నటువంటి లక్కరాజు నిర్మల పుస్తకాన్ని ఆవిష్కరించడం జరిగింది. రాజేంద్రనగర్లో డాక్టర్ వరప్రసాద్ రెడ్డి స్వగృహంలో జరిగింది.ఈ పుస్తకము ఈనాటి జనరేషన్ కి ఉపయోగపడేటట్టుగా వారి జీవితానికి మార్గదర్శకం అవుతుందని రేపటి భావితరానికి అత్యంత ఉపయోగాలు ఉన్నటువంటి పుస్తకం అని కొనియాడారు. డాక్టర్ కొమ్ము నాగయ్య మాట్లాడుతూ సైన్స్ పరంగా ఇది చాలా ఉత్తమమైన పుస్తకం అని ప్రతి ఒక్కళ్ళు చదివి తీరాల్సిన పుస్తకం అని ప్రతి ఒక్కళ్ళు కొని చదువుకోవాలని సూచించారు. కొండపల్లి నరసింహ రావు మాట్లాడుతూ విశ్వ నియమాలను ప్రచారం చేస్తూ తన జీవితానికి సార్ధకత కల్పిస్తున్న లక్కరాజు నిర్మలను ఆశీర్వదించారు. డాక్టర్ లక్కరాజు నిర్మల అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.విశ్వ నియమాలను చదువుకొని విశ్వ రహస్యాలను తెలుసుకొని తమ జీవితాలను బాగు చేసుకోవాలని అందరికీ విన్నవించారు.

## కుషాయిగూడ పీఎస్‌లో ఘనంగా వినాయక చవితి వేడుకలు

### పూజలో పాల్గొన్న మల్కాజ్గిరి డిసిపి పి.వి.పద్మజ



కాప్రా,వార్త మిర్రర్,ఆగస్టు29:వినాయక చవితి వేడుకలలో భాగంగా కుషాయిగూడ పోలీస్ స్టేషన్ లో మూడవ రోజు (శుక్రవారం) పూజా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. రాచకొండ కమిషనరేట్ మల్కాజిగిరి డిసిపి పి.వి.పద్మజ ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కుషాయిగూడ ఏసిపి వై.వెంకట్ రెడ్డి కుషాయిగూడ ఎస్.హెచ్.ఓ.ఎల్.భాస్కర్ రెడ్డి,కీసర ఎస్.హెచ్.ఓ. ఏ.అంజనేయులు,కుషాయిగూడ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్లు, కాప్రా ప్రెస్ క్లబ్ సలహాదారులు ఏంపల్లి పద్మా రెడ్డి,బేలిదే అశోక్ తదితరులు పాల్గొన్నారు.